Morning Edition

# ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras } Regd No M. 1118 Vol. 36 No. 90 THURSDAY 30th JUNE 1949 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

శ్రీమద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమముద్రణము వెల రూ 4 0 0
(ప్యాకింగు, పోస్టేజి రూ 0 8 0)
సంస్కృతమూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్యవివరణ సార్థ వివరణలు గల 400 పుటల గ్రంథము గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7 కంబు శెట్టివీధి — తి టి మదరాసు

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త వేటూరి ప్రభాకరశాస్త్రి
తెలుగుదనము, తెలుగుసంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము, తెలుగు తేటదనము, తెలుగు కవితా పారమ్యము శాస్త్రి గారి పాతిక ముప్పయిసంవత్సరాల సాహిత్య కృషి ఇందులో యీ స్తీభవించి యున్నది వెల రు 2/ తపాలఖర్చులు 07 0
ఆంధ్ర గ్రంథమాల,
ధికపాలా పెట్టె 212, మద్రాసు

# ఆహారదుర్భిక్షాన్ని నిర్మూలించడంలో ప్రభుత్వానికి తోడ్పడండి

## 'సంస్థానంలో ప్రజాప్రభుత్వస్థాపనవిషయమై తొందర పడకండి'

### హైదరాబాదు కాంగ్రెసు వాదులకు రామానందతీర్థ హితవు

### సంవత్సరాంతానికి రాజ్యాంగ పరిషత్తు ప్రజాప్రభుత్వం ఏర్పడగలవని స్వామిజీ హామీ

సికందరాబాదు, జూన్ 29 "సినలైన ప్రజాప్రభుత్వమేర్పడాలంటే వయోజనుల ఓటింగుతో ఒక శాసనసభ ఎన్నుకోబడాలి ఈ శాసనసభలోని కొందరు ప్రతినిధులతో మంత్రివర్గ నిర్మాణం జరగాలి అదే నిజమైన ప్రజాప్రభుత్వం అనిపించుకుంటుంది మరి ఈ లోగా ప్రభుత్వంలో మార్పులు జరుగుతున్నాయా, లేదా అనే విషయంపై కాంగ్రెసువారు అంత ఆందోళన ఏమీ పడరాదు ఎందుకంటే ప్రజాస్వామ్యమనే భవనమును కట్టడానికి అట్టడుగు నుంచీ పునాదులను బలంగా కట్టుకుంటూ రావాలి పరిపాలనలోని ప్రతి స్వల్పాంశాన్ని ప్రజాస్వామికంగా తయారుచేస్తేనే గాని ఆ రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్య మనిపించుకోదు అందుచేత కాంగ్రెసువారు తమ శక్తియుక్తుల నన్నిటినీ ప్రజాసామాన్యానికి ప్రజాస్వామ్య సిద్ధాంతాలను బోధించడం, దాని ప్రయోజనాలను గ్రహింపజేయ్యడంలోనే వినియోగించవలసివుంటుంది" అని స్వామీ రామానంద తీర్థ ఇవ్వాళ మధ్యాహ్నం ప్రారంభమైన అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో ఉపన్యసించారు.

ఈ కమిటీవారు సికిందరాబాదులో సమావేశ మవడాని కిదే ప్రప్రథమ పర్యాయం అంటే గాంధీజీ, ఢిల్లీనుంచి సర్దార్ పటేలను సైతం రప్పించిన పోటీ వర్గాల కక్షలు సమసి వారు రాజీ పడిన అనంతరం ఈ కమిటీ సమావేశమవడానికి కూడా ఇదే మొదటిసారి సమావేశం జమ్మెడ్ హాలులో జరిగింది హాలంతా త్రివర్ణ తోరణాలతోనూ, పతాకాలతోనూ అందంగా అలంకృతమైంది వందే మాతరం గీతాగానంతో సభ ప్రారంభమైంది స్వామీజీ దాదాపాక గంటసేపు అనర్గళంగా ఉపన్యసించారు స్థానధ్రువ పునర్వ్యవస్థీకరణం నుంచి సంస్థానపు భవిష్యత్తు వరకూ ప్రజలకు సంబంధించిన సర్వ విషయాలను తడవి అయన ప్రసంగించారు

"కాంగ్రెసు వంటి ప్రజా ప్రతినిధి సంస్థ ప్రజా సామాన్యాన్ని యావత్తూ కనతో కూడుగట్టుకు రాగలిగినప్పుడు, అవసరమైన మార్పులను అవలంబించ గలిగినప్పుడే దిన దిన ప్రవర్ధమానం అవుతుంది పాడు చూపటం సమాజం కాని ప్రజాసేవా దృష్టితో సమన్వయించుకున్నది హైదరాబాదు విమోచనంతో కాంగ్రెసు సంస్థలోనికి నూత్న శక్తులూ, నూత్న వ్యక్తిత్వాలూ చొచ్చారుతున్నై కనక వాటిని దూరదృష్టితోనూ, వాస్తవిక దృక్పథంతోనూ నడుపుకోవడం ఎంతైనా అవసరం" అని స్వామీజీ చెప్పారు

పోలీసు చర్య దరిమిలా సంస్థానంలో కలిగిన మహాతర పరిణామాన్ని గూర్చి ఉటూ "రాజ్యాంగ రీత్యా సంస్థానం ఎలా వున్నప్పటికీ అది ఇండియాతో సమ్మిళితమైన దన్న మాట మాత్రంసత్యం కనక మనము ఎలాంటి నిర్ణయం చేసినా భారత విధానాన్ని దృష్టిలో వుంచుకుని మరీ చేయవలసి వుంటుంది అల్లా కాక, స్వతంత్రంగా విభిన్న విధానాన్ని అనుసరిస్తే అది దేశమంతటి క్షేమానికి భంగకారకంగా కాక తప్పదు"అని స్వామీజీ హెచ్చరించారు

సంస్థాన పరిపాలనను ప్రజాస్వామికం చేయాలనే ఎడతెగని ఒత్తిడిని గూర్చి మాట్లాడుతూ స్వామీజీ ఇల్లా చెప్పారు "శతాబ్దాల తరబడి దాస్యం అనుభవించిన తరువాత ప్రజాస్వామ్య పరిపాలన లోపం తటాపటాలాడటం సహజమే

8 వ పేజీ చూడుడు

## షాంఘైపైచైనాప్రభుత్వ విమానాలదాడి

షాంఘై, జూన్ 29 చైనా జాతీయ ప్రభుత్వ విమానాలు, నేడు రెండు గంటల సేపు షాంఘై నగరంపై దాడి చేసినవి ఈ దాడి కూలంగా, మట్టితో నిర్మింపబడిన యిండ్లు శేలమట్టమైనవి మరుగు ప్రాంతాల్లో నివసించే ప్రజలు భయవిహ్వలై పారిపోయినారు బాంబులలో చాలా భాగం పారిశ్రామిక ప్రాంతంపై పడినవి. కమ్యూనిస్టులు షాంఘై నగరాన్ని ఆక్రమించుకొన్న తరువాత ప్రభుత్వ విమానాలుదాడి చేయుట కిది అరవ పర్యాయం ఈ పర్యాయం దాడిలో మొట్ట మొదటిసారిగా బాల్లు ఇంజన్ల విమానాలు ప్రయోగింపబడినవి

ఈ సెలారంభంలో కమ్యూనిస్టుల చేతుల్లోపడిన స్పెంగ్కో రేవుపట్టణంలో 200 కందలపై చిలుకు జాతీయ ప్రభుత్వ వాణిజ్య సంస్థలలో పని ప్రారంభింపబడినవి. కమ్యూనిస్టు చైనాలో దాదాపు 100 పట్టణములలో పోస్టల్ టెలిగ్రాఫ్ సంబంధాలు తిరిగి నెలకొల్పబడినవి

ఎగుమతి దిగుమతి వ్యాపారులు లుగా అనుమతించవలసిందని, 50 మంది విదేశీ కర్తలు షాంఘైలో కమ్యూనిస్టు అధికారులకు దరఖాస్తులు పెట్టుకొన్నారు

## కులం వందు ప్రతిభ తర్వాత

### మద్రాసు మంత్రివర్గ నిర్ణయం

చెన్నపట్నం, జూన్ 29 మద్రాసు ప్రధాని కుమారస్వామిరాజాగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ ఇంజనీరింగు, వైద్యకళాశాలలకు హరిజనులు మున్నగు కులాలకు ప్రత్యేకించిన స్థానములకు తగినంత మంది రాకున్నారనియు, వారు రాకపోయినచో ఆస్థానములకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇవ్వవలెననియు మంత్రివర్గమువారు నిర్ణయించినటుల తెలిపిరి

క్రిందటేడు 280 స్థానములలో 40 స్థానములు హరిజనులకు ప్రత్యేకించగా 9 గురు కన్న హాజరు లేదనియు, అట్టి స్థానములకు ప్రతిభావంతులైన విద్యార్థులు వచ్చెదమనిరి

అడిగాక గ్రూపులో వచ్చిన మార్కుల బట్టి, నియమములు పెట్టి పరీక్షను జరుగునునిరి

జూలై 5 వరకు దరఖాస్తుల తేదీ అయిఉన్నదనియు ఈసాలా నిబంధనలను ఉదారముగా సడలించితిమనియు ప్రచార మంత్రి చెప్పిరి

## భారతప్రభుత్వ సర్క్యులర్ గురించి అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, జూన్ 29 : మదరాసు అసెంబ్లీ నేటి సమావేశములో ప్రభుత్వ ఉద్యోగములు, స్కూళ్లు, కాలేజీలలో ప్రవేశమునకు మత, కుల ప్రాధాన్యమును అనుసరించకూడదనే ఇండియా ప్రభుత్వము వారి సర్క్యులరుకు మదరాసు ప్రభుత్వం ఏమి సమాధాన మిచ్చినదని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చుచు ఈలాంటి ప్రశ్నకు సర్క్యులరు ఏమీ అందలేదనియు, 1948 జూలై 18న ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానమును సభ్యుడు గమనించవలెనని సభాధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డిగారు తెలిపిరి

### పార్లమెంటరీ కార్యదర్శులు

చెన్నపట్నం, జూన్ 29 పార్లమెంటరీ కార్యదర్శులనుగూర్చి నేడు తొలగా చెప్పవలసినది లేదని ప్రధాని తెలిపిరి

## కమ్యూనిజమును నిషేధించే ఆలోచన

కేపటౌను, జూన్ 28 దక్షిణాఫ్రికా యూనియను ప్రభుత్వం కమ్యూనిజమును నిషేధించడం గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు అంతరంగిక శాఖా మంత్రి నేడు చెప్పాడు పాస్‌పోర్టు విధానం గురించి ఈయన సెనేటులో మాట్లాడుతూ ఇతర దేశాలకు పోయి తన రాజ్యం మీద ద్రోహం సాగించేవారికి ప్రభుత్వం ఎట్టి రక్షణా ఇవ్వదన్నాడు

## భారత ప్రజా బాహుళ్యానికి ప్రధాని పండిట్ నెహ్రూ విజ్ఞప్తి

### "ఇదిజాతీయమహాసమరం, ప్రతిపౌరుడు నడుంకట్టి ముందుకురావాలి"

న్యూఢిల్లీ, జూన్ 29 "భారత ప్రజలంతా, అధికాహారోత్పత్తికొరకు సేకరించబడిన మహాకార్యక్రమంతో, సహకరించటానికి, వెంటనే ముందుకురావాలి దారిద్ర్యంమీద నూ, అజ్ఞానంమీద నూ, అధికధరలమీద నూ ఇది జాతీయ సమరం ఇది మహాసమరం, దీనిలో ప్రతి భారతీయుడూ యుద్ధవీరుడుగా చేరి దేశసేవాధురీణుడు కావచ్చును ప్రతి ఒక్కరూ నడుము బిగించి కార్యరంగంలోకి ఉరకండి" అని ప్రధాని నెహ్రూ, నేడు, ఆలిండియా రేడియోద్వారా, భారత జాతి కంతకూ హెచ్చరిక చేశారు ఈ ప్రసంగం, ఆలిండియా రేడియో 17 కేంద్రాలనుంచీ ప్రసారం చేయబడింది

## అధికాహారోత్పత్తికత్రైసూత్రప్రణాళిక

'ఏ పరిస్థితి సంభవించినా ప్రభుత్వం 195' అనంతరం, ఒక ఆపులైనా ఆహార పదార్థాన్ని బయటున్నుంచి దిగుమతి చేయ దలచలేదు ఇది ముమ్మాటికీ నిశ్చయం ఇది దూరాలోచన లేకుండా, బాధ్యతా రహితంగా తీసుకున్న నిర్ణయంకాదు ఏమైనా సరే ఆ తేదీకి భారతదేశం స్వయం సమృద్ధంఅయి తీరాలి దేశంలో వున్న కోట్లాది ప్రజలకూ సరిపోయినంత ఆహారాన్ని పండించితీరాలి, అప్పటికి ప్రజా బాహుళ్యం ఇంకా పెరుగుతుందనీ తెలుసు. ఇప్పుడున్న అర్థాకలి రేషనులు అప్పుడివ్వటానికి వీలుండదనీ తెలుసు ఇప్పుడు మన మెంతో కడుపు కట్టుకుని బ్రతుకుతున్నాం'

"మన మీ కార్యాన్ని సాధించగలమనే విశ్వాసం సంపూర్ణంగా వుంది సాధించుతాం!! అయితే మనకు గల సర్వశక్తులను పణంగాబెట్టి పోరాడవలసి వుంటుంది జాతిలోని ఆబాల గోపాలం ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి వుంటుంది,

ఈ సంవత్సరం మన అహారోత్పత్తిలో పదవవంతు లోటు కనిపిస్తున్నది ఇందులో కొంతిరోటు, జాతికి సంభవించిన కొన్ని దురదృష్ట కారణాలవల్ల లోపడ్డది 1951 నాటికి ఇప్పుడున్న ఉత్పత్తులమీద నూటికి 15 వంతులు పెరగవలసి వుంటుంది ఇదేమంత అందుకోరాని గగన కుసుమావధికాదు

"మనం వచ్చే రెండు సంవత్సరాలలోనూ, రెండు శాశ్వతిక ప్రణాళికలను ఆచరణలో పెడుతున్నాం మొదటిది ప్రస్తుతమున్న పంటభూములను మరింత ఫలవంతంగా చేయటం ఉత్పత్తులను ఇంకా తీవ్రతరం చేయటం మన దేశంలో ఇప్పుడు యెకరానికి పండుతున్న పంట, ఇతర దేశాలతో పోల్చి చూస్తే చాలా తక్కువగా వుంటున్నదని ప్రతి వారికీ తెలుసు, అందుచేత యీ పంటను నూటికి 15 వంతులు చొప్పు, అభివృద్ధి చేయవలసి వుంటుంది.

రెండవది, ఇతర ఉపాహారముల ఉత్పత్తులను పెంపొందించటం ఈ విషయం ప్రధానంగా హెచ్చరించుతున్నాను ఆహార ధాన్యాలకు మారుగా చిలగడదుంపలనూ, కర్రపెండలూనీ, అరటి పండ్లనూ ఉపయోగించవచ్చును ఇలాగా ఇతర పదార్థాలు అనేక మున్నయ్. ఈ

(8వ పేజీ చూడుడు)

## చైనా దిగ్బంధాన్ని అమెరికా గూడా గుర్తించదు

వాషింగ్టన్, జూన్ 29 కమ్యూనిస్టులస్వాధీనంలో ఉన్న రేవులపై చైనా జాతీయప్రభుత్వం విధించిన దిగ్బంధము సక్రమమైనదిగా అమెరికా గుర్తించదు అని అమెరికా విదేశాంగమంత్రి డా॥ ఏచిసన్ నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రకటించాడు రేవుపట్టణములపైన దిగ్బంధమును ప్రకటించిన జానిని కట్టుదిట్టముగా అమలుపరచుటకు శత్రువు కొంటేపేదానిని క్రమబద్ధమైనదిగా, గుర్తించుటకు వీలుండదు అని ఏచిసన్ అన్నారు

## సయాంలో నూత్న మంత్రివర్గ నిర్మాణం

బాంకాక్, జూన్ 28 సయాం ప్రధాన మంత్రి మార్షల్ పిబుల్ సంగ్రామ్ ఇవ్వాళ తాను క్రొత్త మంత్రి వర్గాన్ని స్థాపిస్తున్నట్లు ప్రకటించాడు. ఇందులో మొత్తం 26 గురు సభ్యులున్నారు ప్రధాని సంగ్రామ్ స్వయంగా రక్షణ శాఖలు స్వీకరించాడు అవి ప్రధాన మంత్రిత్వము, రక్షణ, విదేశాంగ శాఖలు

## కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సభలో పాల్గొనుటకుఇండియా అంగీకారం

### సమావేశం వచ్చేనెల మధ్యలో జరుగునని బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూను 29 "డాలరు పరిస్థితిగూర్చి చర్చించడానికి అధినివేశ రాజ్యాల ఆర్థికమంత్రులు లండన్‌లో సమావేశం కావలెనని కోరుతూ బ్రిటిషు ప్రభుత్వం పంపిన ఆహ్వానమునకు ఇండియా సమ్మతించిందని భారతప్రభుత్వం ఈవేళ రాత్రి అధికార రీత్యా ప్రకటించింది"

తమకు ఇదివరకు కన్న ఎక్కువగా డాలర్లను కేటాయించవలసిందని భారత ప్రభుత్వం కోరిన కోరిక నెరవేరక పోవచ్చునని, అయితే కొన్ని కనిష్ఠావసరములను బ్రిటన్ ఎలాగో కిందమీదపడిఅయినా తీర్చక తప్పదనీ, ఆర్థికశాఖామంత్రి డా॥ జాన్ మత్తాయ్ ఈవేళ పి టి ఐ విలేఖరితో ముచ్చటిస్తూ అన్నాడు లండన్ సమావేశ కార్యక్రమము చర్చనీయాంశ ప్రణాళి ఇంకా నిర్ధారణగా తెలియలేదు కాని సమావేశం జూలై 10-15 వ తేదీల మధ్యలో జరుగుతుందని మాత్రం అనుకుంటున్నారు

పౌండ్ స్టెర్లింగు విలువను తగ్గించడమూ మానడమూ అన్నది సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కాదు ఎందుచేతనంటే అందరూ విలువ తగ్గించకూడదన్న అభిప్రాయంతోనే ఉన్నారు ఇండియా కూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నది.

భారతప్రభుత్వ ఆర్థికమంత్రి లండన్‌కు జూలై 2 వ తేదీన చేరుకుంటారు మనుష్యుడుగా అయిన భారత ప్రతినిధివర్గంతో సంప్రతింపులు జరిపి, అటుపిమ్మట బ్రిటిష్ కోశాధ్యక్షుడైన సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో చర్చలు ఉపక్రమించునని తెలియుచున్నది స్టెర్లింగు నిలువల విడుదల విషయమై రాయబారాలు జరిపేముందు ఏయే లెక్కలు తప్పేళ్లు తెలుసుకొని ఉండడం అవసరమో అవన్నీ భారతప్రతినిధివర్గం బ్రిటిష్ ఖజానాశాఖను అడిగి తెలుసుకొని సిద్ధంగా సేకరించి ఉంచింది ఆర్థికశాఖామంత్రి ఈ లెక్కలన్నిటినీ ముందు పేసుకొని రాయబారములు ఏ పద్ధతిగా జరపవలెనో నిర్ణయించును

డాలర్ పరిస్థితిని చర్చించేందుకు కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం వచ్చే నెల మధ్యలో జరుగునని బ్రిటిష్ ప్రభుత్వం యీవేళ అధికారరీత్యా ప్రకటించినది

## స్టైడర్ క్రిప్సు సమావేశం

లండన్, జూను 29 బ్రిటిష్ కోశాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్సు, అమెరికా ఖజానా శాఖ కార్యదర్శి జాన్ స్నైడరు సమావేశమై డాలరు పరిస్థితి గురించి క్షుణ్ణంగా చర్చించెదరని డైలీమైల్ వ్రాసింది

ప్రపంచంయొక్క ఆర్థిక వాణిజ్య సమస్యలను చర్చించడానికి అంతర్జాతీయ ఆర్థిక సమావేశం ఒకటి వెంటనే గాక పోయినా ఇంకా కొంత కాలానికైనా జరపక తప్పదని తోస్తున్నది 1933 లో లండన్‌లో జరిపిన ప్రపంచ ఆర్థిక సమావేశం విఫలం అయినందుచేత బ్రిటిష్ ప్రభుత్వం ఇటువంటి సమావేశం మళ్లీ జరపడానికి సుముఖంగా లేదు. అని ఆ పత్రిక వ్రాసింది.

యూరోపియ లాకూడేవిలలో బ్రిటిషు స్టెర్లింగును ఇతర దేశపు డాలర్లతో మార్పుకూడదని సర్ స్టాఫర్డ్ క్రిప్సు [illegible] వాదం నెగ్గినట్లే కన్పిస్తున్నది [illegible] స్టైడర్ క్రిప్సు ఈవేళ [illegible]

## కాశ్మీర్‌పై ఇండియా పాకిస్థానల్లకు ఇంతలో ఒడంబడిక సాధ్యంకాదు

### సైన్యముల ఉపసంహరణవిషయమై ఉభయ పక్షాల దృక్పథం మారలేదనివిషయజ్ఞుల భావన

శ్రీనగర్, జూన్ 29 కాశ్మీర్‌పై ఇండియా పాకిస్థానల్లకు త్వరలో సంధిఒడంబడిక కుదిరే అవకాశం ఎక్కువగా వున్నట్లుతోచదని విషయజ్ఞులు చెబుతున్నారు ఉభయపక్ష సైన్యములను కాశ్మీర్ నుంచి ఏక్రమంలో ఎక్కడికి ఉపసంహరించవలెను అన్నవిషయమై ఇండియా పాకిస్థాన్ల దృక్పథాలు ఇప్పుడు మునుపటికన్న ఏమీ మన్నిహితం కాలేదు కాశ్మీర్ కమిషన్ ఉభయపక్షాలతోను ఇటీవల జరిపిన చర్చలు కూడా సాన్నిహిత్యాన్ని పాదించలేకపోయినవి ఏప్రిల్ 28 వ తేదీన కమిషన్ చేసిన సంధిప్రతిపాదనలు మాత్రం ఇంకా పరిశీలించబడలేదు

సంధిఒడంబడిక వెంటనే కుదిరినా కుదరకపోయినా, ఉభయపక్ష సైన్యములను ప్రస్తుత సరిహద్దులకు కట్టుబడి ఉండేట్లు అయినా ఒప్పందపరచడానికి కమిషన్ విశ్వప్రయత్నం చేయగలదని తెలుస్తున్నది

పాకిస్థాన్ ప్రభుత్వ ప్రత్యుత్తరంలోని కొన్ని అంశములకు స్పష్టీకరణకోరడానికై గడచిన గురువారంనాడు కరాచీవెళ్లిన కమిషన్ ప్రభు రు రాబర్ట్ మెకాటీ, సమితి కార్యదర్శి ఆంతరంగిక ప్రతినిధి ఎరిక్ కోల్బన్ ఈవేళ ఇక్కడికి తిరిగివచ్చెదరని తెలియుచున్నది

ఇండియా పాకిస్థాన్లుచేసిన స్పష్టీకరణలను పరిశీలించి భవిష్యత్కార్య విధానాన్ని నిర్ణయించడానికై కమిషన్ రేపు సర్వసభ్యసమావేశం జరుపుతుందని తెలుస్తున్నది

## పండితనెహ్రూ కలకత్తా ప్రయాణము

న్యూఢిల్లీ, జూన్ 29 భారతప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూగారు లండన్ నుండి తిరిగిరాగా జూలై మధ్యభాగములో కలకత్తా వెళ్లునని తెలియుచున్నది

## వచ్చే ఎన్నికల కాలానికి అట్లీ రాజీనామా

లండను, జూన్ 29 వచ్చే ఎన్నికల్లోగాని, ఎన్నికలు పూర్తి అయిన ఉత్తరక్షణం గాని బ్రిటిష్ ప్రధాని అట్లీ రాజీనామా యిచ్చి, రాజకీయాల నుంచి తప్పుకోవచ్చునని బాగా తెలిసిన కార్మిక పక్ష వర్గాల వారు చెబుతున్నారు

ఉపప్రధానిగా సైతేసేమి, ప్రధానిగా సైతేసేమి క్లిమెంట్ అట్లీ 9 వీళ్ల నుంచీ బ్రిటిష్ మంత్రి వర్గంలో ఉంటున్నాడు

## బర్మా తూర్పు సరిహద్దు ప్రాంతంలో చైనా కమ్యూనిస్టుల ఉధృతం

బాషియో (బర్మారోడ్), జూన్ 29 బర్మా తూర్పు సరిహద్దుల్ని ఆనుకుని ఉన్న చైనారాష్ట్రం యూనాన్‌లో ఏప్రిల్ నెలలో పాన్ పాన్ పట్టణాన్ని పట్టుకున్న కమ్యూనిస్టు తిరుగుబాటుదార్లను అణిచేశామని కొమింటాంగ్ అధికారులు చెప్పుకొనటమేకాని వారి బలమేమీ తగ్గలేదనీ, వారి చర్యలు మాల అందోళన కలిగిస్తున్నవనీ ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు ఈ వెయ్యిమైళ్ల పొడుగు సరిహద్దుల్లోనూ చెలరేగుతున్న ముఠాలు అంతర్యుద్ధాలకి కట్టుగాఉన్నారనీ, కమ్యూనిస్టు జండాలతో 'విమోచక సైన్యాల' మని చెప్పుకుంటున్నారనీ ఇతడు వ్రాస్తున్నాడు. దక్షిణ యూనాన్‌లో చాలభాగాలు కమ్యూనిస్టుల చేతుల్లోకి ఉన్నవనీ ఇండో చైనా—చైనా రైలు మార్గంలో సగానికిపైగా కమ్యూనిస్టుల ప్రాబల్యం చెల్లుతున్నదనీ అతడు వ్రాశాడు సరిహద్దుల ప్రజలు క్రమక్రమంగా లోపాంతాలకి రావటం ప్రారంభించారు

ఈ ప్రాంతాలను కాపాడటానికి ఇక్కడి కొండజాతులతో వారి సాంత ఆయుధాలతో పటాలాలు నిర్మించబడుతున్నవికాని వారట్టి బలవంతులు కాదు మంచి ఆయుధాలులేవు

యూనాన్‌రాష్ట్రి ప్రజలు చైనాలో కల్లా బీదవారు బర్మా, చైనాలో జరుగుతున్న అంతర్యుద్ధాలవల్ల వాళ్లకు నాటుదారివచ్చే సప్లయిలేవీ అందటం లేదు వారు ఇతర రాష్ట్రాలకు చెందిన చైనీస్ ప్రభుత్వోద్యోగులు, సైనికులు తమ కష్టాలకు కారకులని వీరు భావిస్తున్నారు ఇతర రాష్ట్రాల సైన్యాలను పంపమందుకు స్థానిక శాసనసభ్యులు కొమింటాంగ్ ప్రభుత్వానికి నిరసన తెలిపారని తెలుస్తున్నది వీరిలో అత్యధిక సంఖ్యాకులు ముస్లీములు కావటంవల్ల ఈ పరిస్థితులు మరీఎక్కువగా ఉన్నవి.

గుంటూరు జిల్లా పంచాంగము
విరోధి సం॥ ఆషాఢ శు॥ చవితి
1949 సం॥ జూన్ 30 గురువారం
సూ॥ ఉదయం గ 9 10 నుండి రా 2 56 వర్జ్యం
ప 3 38 ల 5-6 క
శు॥ పంచమి జూలై 1 శుక్రవారము
శు॥ పంచమి ఉ 7-3 మ॥ తె 4-53 పూర్వాహ్ణ
ఈ 8-30 వర్జ్యం గ 10-30 ల 12-1 క

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ ఆషాఢ శు॥ చవితి
గురువారం

## బ్రిటన్ ఆర్థికస్థితి

యుద్ధమువలన తమ దేశము లెం దేర్పడిన విషమ ఆర్థికస్థితిని సంస్కరించి, తమ ఆర్థికవ్యవస్థను సుస్థిరము చేసుకొనుటకు నిమిత్తము ఫ్రాన్సు, రష్యా ప్రభుత్వములు తమ నాణెములను నిర్మూల్యము చేసి, చలామణినుండి తొలగించి కొత్తనాణెములను ప్రవేశపెట్టెను, ద్రవ్యోల్బణ ప్రమాదము నుండి సురక్షితముగ ప్రజలు బయట పడుటకు యథార్థముగ ఇంతకంటె మంచిమార్గములేదు. కాని ప్రభుత్వము తాత్కాలిక ప్రమాదములను అధిగమించుటకు చెలామణి యందున్న నాణెములను, కరెన్సీ నోట్లను నిర్మూల్యముచేసిన అసలు ప్రభుత్వపరపతియె దెబ్బతిని పోగలదు ప్రభుత్వమునందు విశ్వాసము అంతరింపగలదు. ఇందువలన ఏర్పడు క్రొత్త సమస్యలను పరిష్కరింపగల సామర్థ్యము, శక్తి యున్న ఏ ప్రభుత్వమైనను ఇట్టి నాణెముల నిర్మూల్యమునకు ఉపక్రమింపవచ్చును

బ్రిటన్, భారతదేశములు ముఖ్యముగ ఇట్టి విధానమును విసర్జించి ఉత్పత్తిని అధికము చేయుట ద్వారా ద్రవ్యోల్బణ ప్రమాదమును అరికట్టుటకు నిశ్చయించుకొనెను బ్రిటన్ మాత్రము గత మూడు సంవత్సరములలో ఉత్పత్తిని అధికముచేసి, దిగుమతులను కనీసావసరములకు తగ్గించుకొని ఎగుమతి వ్యాపారమును మాత్రము విపరీతముగ వృద్ధిచేసుకొనెను ఆ కారణముగనే ఇంతవరకు ఆర్థికదుస్థితిని నివారింపకలిగెను స్టెర్లింగ్‌ను నిర్మూల్యము చేయవలసిన అవసరము లేకుండెను కాని పరిస్థితులు మార్పు పొందినందున, డాలరుల కొరత తీవ్రమైపోయి బలగారపు నిలువలు తగ్గిపోవుటవలన స్టెర్లింగ్ విలువ దానికి దెబ్బతగ్గుచు వచ్చెను స్టెర్లింగ్ విలువ తగ్గిపోవుటవలన దేశము సంక్షోభకర పరిస్థితు లేర్పడుటయే గాక బ్రిటన్ దేశాంతర వ్యాపారముకూడ దెబ్బతిని పోవును ఈ పరిస్థితి 1930 ఆర్థిక మాంద్యము పునరావృత్తము కానున్నదని హెచ్చరించుచున్నది

ఆర్థికమాంద్యము ఏర్పడుట, ఏర్పడకపోవుట అమెరికా ప్రభుత్వ ఆర్థికవిధానము, అమెరికాయందలి ఆర్థిక స్థితిగతులపైనను హెచ్చుగ ఆధారపడియున్నను, అమెరికా వల్ల ఆర్థిక సహాయమును పొందుచున్న దేశముల ఆర్థికవ్యవస్థ శిథిలమగుచున్న అమెరికాకూడ దాని ఫలితములను అనుభవించవలసి [illegible] ఘట్టములలో ఉన్నది. నిరుద్యోగుల సంఖ్య క్రమముగ పెరగపోవుచున్నది భారత దేశమునందును, ఉత్పత్తి కొద్దిగ పెరిగినను, నిరుద్యోగుల సంఖ్య పెరుగుచున్నది ఇందుకు కారణము పాల్ హాఫ్‌మన్ వివరించినట్లు, దేశములు ఎగుమతులను తగ్గించుకొని, దిగుమతులను పెంచుటే కావచ్చును కారణములు ఏమైనప్పటికిని బ్రిటన్, అమెరికా, భారతదేశములందలి పరిస్థితులను పరిశీలించిన రెండు దశాబ్దముల క్రితము పారిస్‌లో ప్రపంచ ద్రవ్యమహాసభ జరిగినపుడు పరిస్థితు లెట్లుండెనో తిరిగి నేడు అదేపరిస్థితులు ఏర్పడినట్లు స్పష్టమగుచున్నది ఆనాడు అమెరికా ఎంత వారించినను బ్రిటన్ బంగారం ప్రమాణమును తిరస్కరించి వేసెను అందువలన స్టెర్లింగును రక్షించుకొన కలిగెను ఇపుడు బ్రిటన్ స్టెర్లింగ్‌ని నిర్మూల్యము చేసుకొనునో లేక మరొక విధానమును అనుసరించి స్టెర్లింగ్ విలువను స్థిరపరచుకొనునో చూడవలసియున్నది

ఫ్రాన్సు ఫ్రాంకువిలువను 'రద్దు' చేసినపుడు బ్రిటనుకూడ స్టెర్లింగ్‌ను అట్లే చేయునని వదంతులు ప్రబలగ, తమ ప్రభుత్వము అట్టి విధానమును అనుసరింపబోవుటలేదని బ్రిటిష్ ఖజానా శాఖాధ్యక్షుడు విస్పష్టము చేసి యుండెను ప్రస్తుతము బ్రిటన్‌లో ఏర్పడిన ఆర్థికదుస్థితిపై వ్యాఖ్యానించుచు స్టెర్లింగ్‌ను నిర్మూల్యమొనర్చవలసిన అగత్యము లేదని ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు సూచించెను సర్ స్టాఫర్డ్ క్రిప్సు తన ఖజానాశాఖాధ్యక్షుపదవికైనను రాజీనామానివ్వ సిద్ధముగ నుండెను గాని స్టెర్లింగ్‌ను నిర్మూల్యమొనర్చ సమ్మతించుట లేదని తెలియుచున్నది డాలరు కొరతను తీర్చుటకు, బంగారపు నిలువను రక్షించుకొనుటకు ప్రస్తుతము దేశము నెదుర్కొనుచున్న ఆర్థికదుస్థితినుండి బయట పడుటకు ఇట్టి విధానమును అనుసరించిన స్టెర్లింగ్ ప్రాంతమునందలి వ్యాపారము, ఆర్థికవ్యవస్థ పూర్తిగ తారుమారై పోగలదు, బ్రిటన్ బాకీపడిన దేశములు ఇందుకు సమ్మతింపక పోవచ్చును

ఈ పరిస్థితులలో జులై 8 వ తేదీ లండన్‌లో జరుగనున్న కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశమునకు విశేష ప్రాధాన్యము గలదు భారతప్రతినిధివర్గము స్టెర్లింగ్ నిలవల విడుదల విషయమై బ్రిటిష్ అధికారులతో సంప్రతింపులు జరుపు నిమిత్తము లండన్‌కు వెళ్లియుండెను బ్రిటిష్ ప్రభుత్వము భారత దేశావసరములకు తగ్గట్టు స్టెర్లింగ్ నిలువలను విడుదలచేయగల స్థితిలో నున్నట్లు కన్పించుటలేదు అంతర్జాతీయ బ్యాంకు భారతప్రభుత్వము కోరిన ఋణమును మంజూరు చేయునట్లు కూడ కన్పించుటలేదు లండన్ సమావేశము కేవలము బ్రిటన్ అవసరములనేగాక, భారతదేశ అవసరములనుకూడ విశేష శ్రద్ధతో పరిశీలింప వలసియుండును. అమెరికా ప్రభుత్వము చెలామణియందున్న డాలరు మొత్తమును తగ్గించుటకుగాక డాలరు నిర్మూల్యమునకు సుముఖముగ నున్నట్లు కన్పించుచున్నది ఇందువలన పరిస్థితులు కొంతవరకు అభివృద్ధి చెందవచ్చును. కాని ఏ దేశము దేశము త్వరపడిస్వతంత్రించి వ్యవహరించినను వాటి ఫలితములను ఆ వర్గమునకు చెందిన అన్ని దేశములు అనుభవించవలసియుండును

## పంచాయతీ బిల్లును సెలక్టు కమిటీకి పంపుటకు అసెంబ్లీ ఆమోదము

## రామరాజ్యానికి పునాదేగాని రాజ్యస్థాపన కాదని మంత్రిగారి సమాధానం

చెన్నపట్నం, జూన్ 29 మదరాసు అసెంబ్లీ యీరోజు స్పీకరు అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరముల తరువాత శ్రీ శంకరరావుదేవుగారికి ప్రభుత్వ రహస్య పత్రములను చూచిన విషయమై వేయబడిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానము తృప్తికరముగా లేనందున దాని విషయమై చర్చించుటకు అర గంట వ్యవధి వొసగవలెనని కోరుతూ రజా ఖాన్‌గారు ఒక ప్రతిపాదన గావించిరి స్పీకరు గారు ప్రతిపాదనను అంగీకరించి అర్జీదుకు అర గంట వ్యవధి ప్రత్యేకిస్తూ అట్టి ప్రతిపాదనలు ప్రశ్నలన్నీ పూర్తిగా అయి పోయిన తర్వాత గావించరాదనియు, ఏ ప్రశ్న కావిషయము సంబంధించునో ఆ ప్రశ్న కాగానే ప్రతిపాదన గావించవలెనని సూచించిరి

సభా నాయకుడు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు లేచి ప్రశ్న సందర్భమున తానువొసగిన సమాధానములకంటే ఎక్కువ వివరములు తెలుపుటకేమియు లేదనియు అందువల్ల అరగంట చర్చ జరిగినను తాను ప్రత్యుత్తర మివ్వటానికి యేమీయుండదనియు పలికిరి

### చిదంబరంలో ధాన్యసేకరణ విషయమై విరామ ప్రతిపాదన

చిదంబరం తాలూకాలో ధాన్య సేకరణ చేయు అధికారులు ప్రభుత్వ ఉత్తరువులకూడా అతిక్రమించి ప్రజలను విశేషముగా బాధపెట్టుచున్న పరిస్థితిని గూర్చి చర్చించుటకు సభా కార్యక్రమమును వాయిదా వేయవలెనని పరమానందరాయర్‌గారు అడ్జర్నమెంటు తీర్మానము ప్రతిపాదించగా స్పీకరు అది అవసరమైన విషయము కాదని ప్రతిపాదనను నిరాకరించిరి

### ఆనందనంబియార్ నిర్బంధము గూర్చి ప్రస్తావన

అబ్దుల్ సలాంగారు లేచి శాసనసభకు చెందిన ఒక గౌరవ సభ్యుడు నిర్బంధములో నుంచబడి యున్న కారణమున సభకు రాలేక తన నియోజక వర్గము ప్రాతినిధ్యమును నిర్వర్తింపలేక పోవుచున్నాడనియు ఆయన సభకు హాజరగుటకు అవకాశము కలుగ జేయవలెనని హైకోర్టులో అతను ఒక దరఖాస్తును దాఖలు చేసియున్న సంగతి స్పీకరుకు తెలియునా యనియు ఆ దరఖాస్తులో స్పీకరుకూడా రెండవ రెస్పాండెంటు చేర్చబడిన సంగతియును తెలియునాయని ఆ సంగతిగూర్చి స్పీకరు యెట్టి చర్య తీసుకొనగలరని ప్రశ్నించిరి

స్పీకరు రూలింగు నొసగుచూ ఆ విషయము గూర్చి హైకోర్టులో విచారణ యింకా పూర్తి కాకున్నందున దానిని గూర్చి చర్చింప వీల్లేదనిరి. అయిననూ యిదేమాదిరి సందర్భము లో వెనుక కామన్సు సభాధ్యక్షుడు విఖ్యాత బ్రాడ్లా కేసులో నిచ్చిన రూలింగును వినుటకు సభ్యులు కుతూహలపడవచ్చునని అంటూ స్పీకరు దానిని చదివి వినిపించిరి

అందులో కామన్సు సభ ఆంతరంగిక వ్యవహార క్రమములో కోర్టులు సంబంధము కలుగజేసుకొనుటకు అధికారములేదని వివరింపబడియుండెను

బేగం అమీరుద్దీన్, సీ యం కోతారు గార్లు బిల్లు విప్లవాత్మకమైన మార్పులు ఉద్దేశించియున్నందున ప్రజాభిప్రాయము తీసుకొనడం మంచిదని అవసరమని కోరిరి

శ్రీ వి యం రామస్వామి రెడ్డియార్ బిల్లునుబలపరుస్తూ పంచాయతీల ఓటర్లవయస్సు 18 యేండ్లకు నిర్ణయించిన చాలదనియు పంచాయితీల వ్యవహారములు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు తీర్పుకు వదిలి వేయవలెననియు నుడివిరి పంచాయితీలకు న్యాయవిచారణ కార్యభారము తప్పించి కొంతకాలము రక్షణ ఆనిగ్రామబోర్డులకే వదిలి వేయుట మంచిదని సూచించిరి

అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు పంచాయితీలకు యీబిల్లులో నుద్దేశించినటుల విశేషాధికారాలను ఒప్పగించినట్లయితే అవి స్వతంత్రించి వ్యవహరించుట జరుగవచ్చునని యు లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టరుకు కంట్రోలు అధికారము యిచ్చినప్పటికిని ఆచరణలో వాటిని కంట్రోలుచేయుట కష్టమగునని పంచాయితీల పరిపాలనాధికారము ఎక్సైజ్యూటివు ఆఫీసరుకు యివ్వవలెనని పంచాయితీల అధ్యక్షులు బోర్డుకే ఎన్నుకోబడవలెనని బిల్లులో ఏర్పాటు చేయుట మంచిదనిరి

శ్రీ ఆర్ కుబ్బయ్యర్ గారు బిలును బలపరుస్తూ పంచాయతీల అధ్యక్షులు బోర్డుచే గాకుండా ఓటర్ల చేతనే ఎన్నుకొనుపద్ధతి చాలా మంచిదనిరి

శ్రీ యస్ కె సామి గౌండర్ మద్యనిషేధ కార్యమును పోలీసు అధీనము చేయ లయుననియు, మద్యనిషేధ విచారణ సంఘము వారి సూచనలను అమలుపర్చుట గురించి ఇచ్చిన తీర్మానమును మదరాసు అసెంబ్లీ సమావేశములో వున్నప్పుడు మంత్రులు సంచారము వల్ల కూడదని ఇంజనీరింగ్, వైద్యము మొదలగు సాంకేతిక విద్యాశాలలు ప్రభుత్వ హెచ్చుచేయుటకు అత్యావసరచర్యతీసుకొనవలెనని శ్రీ రాజా గురునాథ చెట్టియార్ ప్రతిపాదించు తీర్మానము నకు కాంగ్రెస్ పార్టీ చర్చించగలదని తెలియుచున్నది

మంత్రులు సంచారము పెట్లునప్పుడు ఖాయిదావున్న వస్తువుల వ్యాపారము సహా మిమ్ము హెచ్చుగ యు లెన అన్నారు శ్రీ నాగరాజముశిగారు బిల్లును సమర్థించుచు మాట్లాడిరి

కమతం / మణుక్కగంగారు కో-ఆప్షను పద్ధతి అన్యాయమనీ రైతులు వ్యవసాయ కూలీలకు ఇచ్చే పిచ్చిఖాలతను నూడా దండించవలెననిరి

### మంత్రిగారి జవాబు

శ్రీ గొ కె చంద్రమౌళిగారు చర్చకు బదులు చెప్పుతూ సభ్యులు తమ అభిప్రాయాలను స్పష్టంగా తెలిపి లోపాలను సూచించినందుకు కృతజ్ఞత చెప్పిరి

ఈ చట్టంవల్ల పూర్తిగ రామరాజ్యం యిస్తున్నామని చెప్పలేదు అందుకు తగు ప్రయత్నం చేస్తున్నామంటిరి ఆశ్లే గ్రామస్థులకు పరిపాలనాధికారము కొంత యిస్తున్నామే కాని, సర్వ స్వాతంత్ర్యం యిస్తున్నామనలేదు, ఈచట్టంలో సుదహరించిన సూత్రాలు గత ముప్పదేండ్ల నుండి గ్రామాలందు ప్రచారం చేయుచున్నాము ప్రతి రాజకీయపార్టీయు గ్రామాలలో యిట్టి ప్రచారమే చేసినది. కనుక ఇకను ప్రచారం చేయు నక్కరలేదు చట్టంప్రచురించి చాలకాలమయినది పత్రికలన్నియు ఆమోదించినవి దీనిపై విమర్శలు గూడ ప్రచురించ బడినవి కనుక సెలెక్టు కమిటీ విచారించుటకు తగిన సమయం వచ్చింది ఇక ఆలస్యంచేయ నవసరం లేదు

"చట్టంయొక్క లక్షణాన్ని బట్టి ఆమోదించిన సభ్యులలో కొన్ని విషయాలందు ప్రతికూలంగా మాట్లాడుటకు అవకాశం గలదు ఈ చట్టంలో రామరాజ్యం ఏమీ లేదన్న రాఘవయ్యగారు జిల్లా కలెక్టరుకి ఎక్కువ అధికారం యివ్వాలన్నారు అది రామరాజ్యమగునా? ఇది బిల్లేకాదని విశ్వనాథంగారు అన్నారు అట్లయిన యింత చర్చయే అక్కరలేదు 1920 నుండి 49 వరకు యిరవై తొమ్మిదేండ్లలో పంచాయితీలు పెరగలేదని ఆక్షేపించిరి ఈ చట్టంవల్ల రెండు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో నొక పంచాయతీ యుండాలని విధించితిమి

సలాంగారు గుంటూరు జిల్లాలో కొన్ని గ్రామాలు చెడిపోయినాయి అనవచ్చును నేను గత వాలు గైదేండ్లనుండి తప్ప తక్కిన కాలమంతా గ్రామాలలోనే గడిపాను వాటి లోపాలు తెలుసు

సెలెక్టుకమిటీలో చలసిన సవరణలుచేయవచ్చు

"పంచాయతీ అధ్యక్షుని గ్రామస్థులంతా ఎన్నుకొన్నచో వినియం దభిమానంగానుండి చెప్పినట్లు వింటారు ఎగ్జిక్యూటివు ఆఫీసరులను క్రమేణా తొలగించాలనే మా యుద్దేశము / ప్రజలంతా ఎన్నుకొంటే, పార్టీ మొగమాటా లుండకుండా నిర్భయంగా అధ్యక్షుడు పరిపాలించగలడు ఈమాత్రం ప్రజాప్రతినిధి మాత్రాన్నికూడ అంగీకరించకపోతే స్వపరిపాలన ఎట్లు రాగలదు

"పంచాయతీలకు బాధ్యతలు నిర్వహింప రాబడి చాలదన్నారు బొంబాయిలో 18% భూమిశిస్తు పంచాయతీలకిచ్చిరి మనం 12½% వంతు యిచ్చితిమి ఇంకా ఎక్కువ యివ్వగల్గితే యివ్వవచ్చు గ్రామంలో ఖర్చుతీరకే గ్రామస్థులు పన్ను యివ్వడానికి పెదవరు కాని యిపుడు వారిపన్నుల రాబడి పట్టాలలో ఖర్చుచున్నది కనుక గ్రామపంచాయతీల రాబడికి తగుయేర్పాటులు ఎంతవరకు చేయగలమో అంత చేసితిమి పంచాయతీలన్నీ తయారయ్యేవరకి నేనుగాని, యీ మంత్రివర్గంగాని ఉండకపోవచ్చు మావారికి ఉద్యోగాలిచ్చుకొనుటకు చేసితిమనరాదు రజాఖానుగారు ప్రతిపాదన ఉపసంహరించుకొనవలెననికోరుచున్నారు" అనిరి

రజాఖానుగారు చట్టంప్రజాభిప్రాయం కొరకు ప్రకటించాలను ప్రతిపాదన ఉపసంహరించుకొన్నారు, చట్టం 80 మంది గలసమిష్టి సెలెక్టుకమిటీకి పంపాలను ప్రతిపాదన అంగీకరించబడెను

## లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశము

మదరాసు, జూన్ 29 మదరాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశము జూలై 1 తేదీన సా॥ 5 15 లకు రాజాజీహాలులో జరుగునని ప్రకటించబడినది

ఈ సమావేశములో చెన్నరాజధానిలో దొంగ వ్యాపారమునరికట్టు బిల్లుగురించి చర్చింపబడుతుంది శ్రీ యస్ కె సామి గౌండర్ మద్యనిషేధ కార్యమును పోలీసు అధీనము చేయ లయుననియు, మద్యనిషేధ విచారణ సంఘము వారి సూచనలను అమలుపర్చుట గురించి ఇచ్చిన తీర్మానమును మదరాసు అసెంబ్లీ సమావేశములో వున్నప్పుడు మంత్రులు సంచారము వల్ల కూడదని ఇంజనీరింగ్, వైద్యము మొదలగు సాంకేతిక విద్యాశాలలు ప్రభుత్వ హెచ్చుచేయుటకు అత్యావసరచర్యతీసుకొనవలెనని శ్రీ రాజా గురునాథ చెట్టియార్ ప్రతిపాదించు తీర్మానము నకు కాంగ్రెస్‌పార్టీ చర్చించగలదని తెలియుచున్నది

మంత్రులు సంచారము పెట్లునప్పుడు ఖాయిదావున్న వస్తువుల వ్యాపారము చేయువారి వంత చేరకూడదనియు, వారు ఎ డబ్ల్యుడి బంగళాలు, మునిసిపల్ బంగళాలలోనే మకాము చేయవలెననియు, ఖాయిదా వస్తు వ్యాపారుల ఆతిథ్యము తీసుకొనరాదని శ్రీ యం ఎ ఈశ్వరన్ ఒక తీర్మానము నోటీసు ఇచ్చిరి ఈ తీర్మానముపై కాంగ్రెస్ పార్టీ సమావేశములో చర్చకు రావచ్చునని తెలియుచున్నది

## శ్రీ శంకరరావుదేవు విచారణ

### ప్రభుత్వరికార్డులు ఇచ్చుట గురించి ప్రశ్నలు

మదరాసు, జూన్ 29 మదరాసు అసెంబ్లీ నేడు స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్లై అధ్యక్షతను సమావేశమైనప్పుడు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవుకు ప్రభుత్వ రికార్డులు చూపించుట గురించి ప్రశ్నోత్తరములు జరిగెను

అబ్దుల్ సలాం సాహెబ్ ప్రశ్నకు జవాబు ఇచ్చుచు ప్రభుత్వరికార్డులు ఏమీ శ్రీదేవుకి అందుబాటు చేయలేదు కాని ప్రభుత్వ రికార్డుల సహాయముతో వారికి కొన్ని విషయములు వివరించబడినవని సభా నాయకుడు శ్రీ గోపాల్ రెడ్డిగారు తెలిపిరి

సలాం / కవున్సిల్‌లోను, అసెంబ్లీలోను ఈవిషయమై ఇచ్చిన విరుద్ధ సమాధానములు గురించి తెలియునా?

స నాకు ఎరుకలేదు

రజాఖాన్ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రకటనను గురించారా?

స నాకు తెలియదు

శ్రీ నాగప్ప ప్రభుత్వరికార్డులు ప్రజలకు అందుబాటుచేయవచ్చునగదా?

స నోటీసు

రజాఖాన్ ప్రభుత్వ రికార్డులు దేవుకి చూపలేదని ప్రజలకు హామీ ఇచ్చ దరా?

స ఇంతకు పూర్వం కంటె మించి చెప్పేది ఏమీలేదు

సలాం శ్రీ శంకరరావుదేవు ప్రభుత్వ రికార్డులు కావలసినవి లభించుచున్నవని చేసిన ప్రకటన గురించి తెలియునా?

స నాకు ఎరుకలేదు

సలాం రాష్ట్ర ప్రధాని ప్రకటన గురించి అనునా తెలుసునా?

స చెప్పవలసింది ఏమీ లేదని లోగడ తెలిపితిని

రజాఖాన్ కనీసం ప్రధాని కయినా తెలియునా?

ఈప్రశ్నకు సమాధానం లేదు

### గోపాలరెడ్డిగారి సమాధానం

మదరాసు జూన్ 29 అసెంబ్లీలో నేడు సాయంకాలం 5 గం॥ శంకరరావుదేవుగారి విచారణయందు ప్రభుత్వ కాగితాలు వారికి చూపుటనుగూర్చి మంత్రుల జవాబులు తృప్తికరంగ లేనందున, ఆ విషయమున చర్చ ప్రారంభించుచు రజాఖాను గారు, మంత్రుల జవాబులో ఫైల్సుచూపే మనిగాని లేదనిగాని చెప్పలేదనిరి కాని శంకరరావుగారు చూచితిమనిరి మాధవ మేనమనుగారు చూపడం తప్పులేదని కాన్సిలులో వాదించిరి ఫైల్సుదేవుగారుచదువుతుండగ చూస్తినని విశ్వనాథంగారు ప్రకటించియుండిరి ఇంతప్రచారం ఇండియా అంతటిలో జరిగినపుడు "చూపితిమి" అని యెందుకు ధైర్యంగా చెప్పరాదు పరస్పర విరుద్ధమగు మాటలెందుకనాలి?

"ప్రభుత్వ విధానం మార్చదలచినవారు మంత్రులపై ఫిర్యాదు చేయుటకన్న, యీ సభలో విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించవలసింది అంతేగాని కాంగ్రెసుకి ఫిర్యాదు చేయడం అనవసరం సరిగా ఏమిజరిగిందో సభా నాయకుడు ఇప్పుడైనా స్పష్టంగా చెప్పుట మంచిది లేకుంటే ప్రభుత్వం నవ్వుల పాలగును

మతీదుగారు, సభా నాయకుడు నేడు సభలో ప్రశ్నకు జవాబు చెప్పకపోవుట అనుమానాస్పదంగా నుంది మంత్రులు అనుమానాల కతీతులుగా నుండాలి కాంగ్రెసు పార్టీ సభ్యులు, మంత్రులు బహిరంగంగా నిందిస్తూ, సభలో ఆ విషయం చెప్పకుండుట, మంత్రులు దానికి జవాబు ఎక్కడా చెప్పకుండుటా రెండూ బాగాలేవు తప్పుచేయకుంటే చేయలేదని మంత్రులు చెప్పరాదా? ప్రభుత్వ కాగితాలు యితరు లెవ్వరికి చూపరాదు అనిరి

హామీదుఖానుగారు, మంత్రులు కాంగ్రెసు పార్టీ మిత్తానికి ప్రాతినిధ్యం వహించుట లేదని యీ యుదంతంవలన రుజువయింది కాంగ్రెసుపార్టీ తగవులు పోగొటి కలిసిపోవాలని విన్నవించిరి

ఆర్ స్వామినాథను రు సభానాయకుడు నేడు ఉల్లాసగా లేనందున సరిగా జవాబు చెప్పకపోవుగాని, ఫైల్సు చూపలేదని స్పష్టంగానుండే చెప్పరనిరి

గౌ॥ శ్రీ గోపాలరెడ్డిగారు (సభానాయకులు) చర్చలో క్రొత్త విషయాలేమి చెప్పజాలనని ఉదయం చెప్పినా, ఇప్పుడు తిరిగి ప్రసంగించుటకు అవకాశ మిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపెదనని, ఫైల్సులో అనేక రకాలు ఉంటాయి సభలో అడిగిన ప్రశ్నలు జవాబులు కూడ ఒక ఫైలు అనుమ అ ఎరికి చూపినా, తిప్పశీ సలాంగారు పెట్రోలు అడిగిన అడయి చిన్నచో అదొక ఫైలు. అది పాకిస్థాను సాయకులకు చూపినా తప్పులేదు శంకరరావుదేవుగారికి కొన్ని విషయాలు బోధపరచు నప్పుడు ఫైల్సు సహాయంపొందితిమి కాని రహస్యమయిన ఫయిల్సు చూపలేదు యీ సందర్భంలో కాంగ్రెసు పార్టీ తగవులు పోగొట్టుకొమ్మని హామీదు ఖాను వంటి వారు చెప్పడం చేసబుగానుంది మా పార్టీ చాలపెద్దదిగనుక మాలోమేము మాట్లాడుకొన సమర్థులం కాని మాలో ఎవ్వరును పార్టీనిడువలేదు హామీదు ఖానుగారు ముస్లిం లీగు పార్టీద్వారా కర్నూలునుండి ఎన్నుకోబడి ఓటరులను సంప్రదించకుండా, లీగుపార్టీని విడచుట చేత, యిపుడు ఏ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించుతున్నారో చెప్పలేం ఏమంటే వారుతిరిగి ఎన్నికకునిలబడితే ఎన్నుకోబడతారని అనుకోలేము కనుక వారు మాకు సలహాచెప్పేపాటి వారుకారు"

అని మంత్రిగారంటూవుండగా 5-30 గ అయినందున చర్చముగిసినట్లు, సభ తిరిగి జులయి 1 తే 11 గ జరుగునని అధ్యక్షులు ప్రకటించిరి

### శ్రీ విశ్వనాథంగారి ప్రకటన

చెన్నపట్నం, జూన్ 27 శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రకటన చేస్తున్నారు డా॥ రాజన్‌గారు కాన్సిలులో విరామ తీర్మానంపై మాట్లాడుచూ ఫయిల్సిమీ శంకరరావుదేవ్ గారికి ఇవ్వలేదనిఅన్నారు కొన్ని ఫయిల్సు ఆధారంచేసుకొని కొన్ని సంగతులు వివరించామని తెలిపిరి. డా॥ రాజన్‌గారట్లా ఎందుకు తెలిపినారో ఆశ్చర్యంగా ఉన్నది దేవ్‌గారు ఉన్నకాలంలో ఫయిల్సు ఆయన కిచ్చినమాట వాస్తవం ఈ విషయమై పత్రికావార్తలు నిజం డాక్టర్ రాజన్‌గారు వాటిని నమ్మకపోవటానికి కారణం కనుంచుదు దేవ్‌గారిని నేను చూచినపుడు పది, పదిహేను ఫయిల్సు ప్రక్కన ఉన్నవి వారి కార్యదర్శితో సహా చూస్తూ ఉన్నారు అది యాధాలాభంగా చూస్తే బోధపడునో తెలిసినవారు బోధించాలనే ఆరోపణలు ఎంతవరకూ సత్యాలూ ఋజువుకు అవి ఉపయోగపడతాయని తెలిపాను నేను చూస్తే ఆ ఫైల్సు సంపూర్ణములో, అసంపూర్ణములో చెబుతానన్నాను కాని ప్రజలకు తెలిసిన కారణాలవల్ల మా వ్యవహారం అంతదాకా సాగలేదు రహస్య పత్రాలనీ సామాన్యమైనవనీ కొన్ని ఉంటాయని మంత్రులు చెప్పజాలరు ఒక ఆఫీసు ట్రాన్సుఫరు రహస్యఫైలు క్రిందను ఒకకోటి రూపాయలు ఎవరుల ఫ్యాక్టరీకి ఇవ్వడానికి సామాన్య ఫైలులోనూ రావచ్చును గనుక రహస్యమేదో సామాన్యమనుపదాలపై తర్కించేపని లాభంలేదు కాగితాలు చూపించడంలో ఫరవాలేదన్నారు అది అర్థంచేసుకోవచ్చు అది జరిగిన కార్యానికి దాదాపు సన్నిహితంగా ఉన్నది"

## హైదరాబాద్‌లోని మదరాసు ఉద్యోగులు

మదరాసు, జూన్ 29 మదరాసు నుండి హైదరాబాద్‌కు పంపబడిన ఉద్యోగులకు హైదరాబాద్‌లోని నేటి, పీనియారిటీ విషయములో పరిగణింపబడుతుంద నేను అసెంబ్లీలో శ్రీ వెన్నలకంటి రాఘయ్యగారి ప్రశ్నకు జవాబు ఇచ్చుచు సభానాయకుడు శ్రీ గోపాల రెడ్డిగారు తెలిపిరి

హైదరాబాద్ ప్రభుత్వమే ఈ ఉద్యోగులు ఎంతకాల మరదుగు అవునరమో చెప్పలేకున్నందున సభ్యుని ప్రశ్నకు మన ఉద్యోగులు అక్కడ ఎంతకాలం పనిచేయవలసిందీ చెప్పలేమని అన్నారు

శ్రీ నాగప్ప హైదరాబాదు వుండుట ఇష్టములేదని కొంతమంది ఉద్యోగులు తెలిపారా?

స ఇష్టములేదనటం నిజం కాదు కాని అంగీకారముమీదనే అక్కడ నియమించబడిరి

శ్రీ దిగువర్తి రామస్వామిగారు కొంతమంది అనిచ్ఛతో ఉద్యోగులు తిరిగి ఎలి ఎంతవలసిందని హైదరాబాదు ప్రభుత్వం కోరినదా అని అడిగా లేదని మంత్రిగారు సమాధాన మిచ్చిరి

అక్కడ వుండుటకు ఇష్టంలేని ఉద్యోగులకు స్వరాష్ట్రమునకు వచ్చుటకు అవకాశ మిచ్చేదరాయని శ్రీ నాగప్ప అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చుచు నియమముల ననుసరించి కోరిక వచ్చిన పరిశీలించబడునని మంత్రిగారు తెలిపిరి

## జమీన్‌దారి బిల్లు

చెన్నపట్నం, జూన్ 29 జమీందారి బిల్లు అమలు నిబంధనల గూర్చి మద్రాసు రెవన్యూమంత్రి సీతారామరెడ్డిగారు కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగారితో సంప్రదింపులు జరిపిరి రెవన్యూ లీగల్ కార్యదర్శులు అడ్వొకేట్ జనరల్ హాజరైరి

## స్టాలిన్‌కు వారసుడు

### ఆయన రెండవ కుమారుడు కావచ్చునట

జ్యూరిచ్, జూన్ 28 క్రెమ్లిన్ సాధారణ ప్రాముఖ్యతలోనికి వచ్చిన ఒక క్రొత్త వ్యక్తి మాలెంకోవ్ కన్న ఇతర ప్రముఖ సోవియట్ నాయకులను మించి మార్షల్ స్టాలిన్ తరవాత ఆయన స్థానంలో ప్రవేశించవచ్చునని "న్యూ క్రానికల్ గైడింగ్" వార్తాపత్రిక వ్రాసింది.

ఈ వ్యక్తి మార్షల్ స్టాలిన్ రెండవ కుమారుడు, 30 సంవత్సరాల వయస్సు కలిగిన మేజర్ జనరల్ వాసిలీ డిజుగాష్విలీ. ఇతడు ప్రస్తుతం సోవియట్ విమాన సైన్యాధిపతిగా ఉన్నాడు.

తన దక్షిణ కాకేసస్ తన మరణానంతరము జరిపే కుట్రలను, తల్లోలాలను ప్రతిఘటించే నిమిత్తం కూడా మార్షల్ స్టాలిన్ విమాన సైన్యాధిపత్యాన్ని కుమారునికిచ్చాడని ఒకానొక వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

కొంతకాలంగా మాస్కోలో స్టాలిన్ వంశం అనే పదం ఉపయోగంలోనున్నది. బాసిలీ గారి కార్యాలయం అధిక ప్రాముఖ్యత వహించబడుతున్నది. పైగా అధికారరీత్యా ఈయన "స్టాలిన్" అనే పేరు కలిగి ఉన్నాడు. తండ్రి ధరించిన పదవులు ఈయన యందు పైగా ఆయన ఇంతవరకు ప్రత్యేకంగా ఉపయోగించుకున్నదీని.

బాసిలీ అన్నగారైన జాకబ్ తండ్రి సోదరా స్నేహపూర్వకుడు పొందియుండలేదు. యుద్ధకాలంలో జర్మనీలు ఆయనను ఖైదీ చేశారు. ఆ తరువాత ఆయన మరణించి యుండవచ్చునని చాలామంది విశ్వసిస్తున్నారు.

## పరిహద్దు రాష్ట్రములో నిరంకుశ పరిపాలనం

### ప్రధానికి మంకీ షరీఫ్‌పీర్ నివాళులు

కరాచీ, జూన్ 27 ఖాన్ పరిహద్దు రాష్ట్రప్రతినిధియని చెప్పుకొనుటను బుజువు చేయుటకుగాను తిరిగి ఎన్నికకు నిలువబడలేనని, పరిహద్దు ఆవామీ సమితి సంస్థాపకుడు మంకీషరీఫ్ గారు పరిహద్దు రాష్ట్ర ప్రధాని ఖాన్ అబ్దుల్ కయూమ్ ఖాన్‌ను సవాలు చేయుచున్నాడు. అబ్దుల్ కయూమ్ ఖాన్ ముస్లిం లీగు కక్షగూర్చి కుట్రమూలమున ముస్లిం లీగు కయూమ్ యిష్టప్రకారము అదు లీగైనదని పత్రికాప్రతినిధుల సభలో మంకీషరీఫ్ రు చెప్పెను.

"ఖాన్ అబ్దుల్ ఖయూమ్ ఖాను ప్రజా స్వామ్యమునకు విరుద్ధమును నిరంకుశమును అగు విధానము నవలంబించుట వల్ల పరిహద్దు రాష్ట్రములో నియంతృత్వము విధంగా పరిపాలనము యేర్పడెను. పరిహద్దు సమస్యకు పరిష్కారము కనుగొనుటలో పాకిస్థాన్ ప్రధాని లియాకతాలీఖాను జయము గాంచుననియు, ప్రజాస్వామ్యము శేర్పరుపచర్యలు నెలకొనబడుననియు ఆశించుచున్నాను" అని మంకీ షరీఫ్‌పీరు చెప్పెను.

## చిత్తూరు జిల్లా బోర్డు ఎన్నికలు

### 52 స్థానములకు కాంగ్రెస్ పక్షమున 100 దరఖాస్తులు

తిరుత్తని, జూన్ 26 చిత్తూరు జిల్లా బోర్డుకు గల 52 సభ్యత్వస్థానములకుగాను జరుగనున్న ఎన్నికలలో పోటీచేయుటకుగాను జిల్లాకాంగ్రెసు ఆఫీసుకు యింతవరకు 100 మంది అభ్యర్థులు దరఖాస్తులు పంపుకొన్నారు.

దరఖాస్తుదారులలో కె వరదాచారి (ఎం ఎల్ ఎ), ఎం దొరస్వామి, హరిజన్ (ఎం ఎల్ సి), డి మునిరత్నం నాయుడు, పి గోపాల రెడ్డి, కె సి వెంకట్రాజు, ఎం నాగస్వామినాయుడు, పొణకల రామచంద్రారెడ్డి, ఎస్ పి వెంగప్రాయనాయుడు, సి రామిరెడ్డి వంటి వారు మున్నగువారు తమలో జిల్లాబోర్డు సభ్యత్వమునకు పోటీ చేయుదురని అంచనా. అందుతో జిల్లాబోర్డు సభ్యుల సెలక్టుకమిటీకి సభ్యులుగా ఎన్నుకొనబడియుండినజబాబు మురాదుషా సాహెబుగారు తన సెలక్టు కమిటీ సభ్యత్వమునకు రాజీనామానిచ్చి మహమ్మదీయ (రిజర్వుడు) స్థానమునకు దరఖాస్తును పెట్టి పోటీ చేయుచున్నారు.

పోలిష్ట, స్వతంత్ర పక్షముల పేరులతో గూడ కొందరు యీ ఎన్నికలలో పోటీ చేయుదురనికి వదంతులు గూడ అందందు వినవచ్చుచున్నవి. (స్వ వి)

## హైస్కూలు తరగతుల ప్రారంభం

తిరువర్మూరు, జూన్ 26 స్థానిక రావుబహదూరు కలశలింగన్ శ్రేష్ఠిగారి మాధ్యమిక పాఠశాలలో నిన్న హైస్కూలు తరగతులు ప్రారంభింపబడెను.

మంత్రి భక్తవత్సలముగారు అధ్యక్షత వహించిరి. మంత్రి శ్రీధరమీనన్‌గారు (విద్యామంత్రి) పాల్గొని పనునకు ప్రారంభోత్సవమును జరిపిరి. మంత్రులును కరస్పాండెంటగు శ్రీ పామి వెంకటాచలము శ్రేష్ఠిగారును ప్రసంగించిరి. పలువురు ఉద్యోగస్థులును, పురజనులును విచ్చేసిరి. పామి వెంకటాచలము, శ్రేష్ఠిగారు కూర్చొనుచు పురజనులు తమకు సహకారులుగా నుండవలయునని, ప్రభుత్వము వారు సహాయము చేయుటకు సిద్ధముగా నున్నదని పాఠశాలకు కట్టడమును కట్టించుటకు పూనుకొందుమనియు నుడివిరి.

## హిందీ పరీక్షలు

దక్షిణభారతీయులు హిందీ పరీక్షలకు హాజరయ్యే వారి సంఖ్య వారాటికి హిందీ భాషా ప్రచారమునకు పాటుపడుచున్నందున భాషా పండితులకు కొంతపని ఘటించుటకు నిశ్చయించి అందుచే, యికముందు ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషా పరీక్షలకు హాజరయ్యేవారు, జులయి 4 వ తేదీలోగా మద్రాసులో ఏర్పాటుచేయబడ్డ రాష్ట్రహిందీ ప్రచారసంఘ కార్యదర్శికి దరఖాస్తులు పంపించవలెను. ప్రవేశారది, ప్రవీణ పరీక్షలకు హాజరు మదరాసు సభకే దరఖాస్తులు పంపవలెను.

## విజయ విద్యార్థులు

బాలురకు చిన్నరాష్ట్రపతి పోటీలు లేకుండా విద్య నేర్చి ఉత్తరపు గలదో అంటూ [illegible] అదనపాత్ర [illegible] ముందు [illegible] ఉత్తమ [illegible] గారి స్పీకరు [illegible] బహుమతులు [illegible]

## ఇద్దరు సాహెబ్‌జాదాల బర్తరఫ్

సికింద్రాబాద్, జూన్ 28 నిజాం నవాబు కుటుంబీకులైన సాహెబ్‌జాదాల వర్గంనుండి ఇద్దరిని ఒక సంవత్సరం పాటు తొలగిస్తూ నవాబు ఒక ఫర్మానా జారీ చేశారు. జారీచేసిన హుసేన్ అలీఖాన్ నూర్, అతని సోదరుడు సుహమ్మద్ అలీఖాన్ కాలింగ్, నవాబుకు వ్యతిరేకంగా పనిచేయుచున్నారని ప్రారంభించారట.


ఘనసారచందిరి

ఎరుపు తెలుపు వనిమి చురుకుగల తీల సమమవ్యాధులను ఇందించును పీసా రు 4/
అనుపానమునకు చందిని అత్తరు పీసా రు 1/
పోస్టేజి ప్రత్యేకం పి ఏ అండ్ కంపెనీ
ఆయుర్వేదసమాజం [illegible] నెల్లూరుజిల్లా
(పాంది 7 పీసు పెట్టలిపిన. [illegible]

రుబీ పాలసీ

అంటే తక్కువ వ్యయముతో ఎక్కువ భద్రతను ఇస్తుంది

రుబీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్

జీవితము అగ్ని నావికానంబంధము ప్రమాదము విమానము విమానప్రయాణీకుల సామాను పేటి బీమా
హెడాఫీసు : 21 దర్యాగంజ్ ఢిల్లీ.
మద్రాసు 337 తంబుచెట్టీవీధి. [illegible]
మదురై : 87 సౌత్‌కూనీ వీధి
కోయంబత్తూరు టవర్ బిల్డింగ్ వెరైటీహాల్ రోడు
బెంగుళూరు : 37/38 ఏల్వర్ జాంబర్ పార్టు రోడు
తిరువాంకూరు: నాగమహల్ ఆంపై కొండో: నెట్టిగ్ బిల్డింగ్ యూడ్‌స్ట్రీట్
[illegible] అంతలను సింగపూరులోను [illegible] ప్రాంచీలు కలవు

హిందూ సైకిల్సు ధరలు తగ్గింపబడ్డవి

ఇప్పటినుండి హిందూ సైకిల్సు ధరలు తగ్గింపబడినవనియు, కలంపు సంతకపుబిళ్ళ చుట్టినము దిగువ తెలిపిన క్రొత్త ధరలకు మూడాలు డిపోలు అమ్మకపు మధ్యలకు లోబడి యుండును.

మోడల్సు — ధర

పురుషులకు 22"/24" సింగిల్ బార్ — రు 130/-
బ్లాక్ ఎనామెల్డు క్రోమియం ప్లేటెడ్, డబుల్ కోటెడ్ టైర్లు, ట్యూబులు అమర్చబడినవి సీటు, యాక్సెసరీలు కాక
పురుషులకు 22"/24" డబుల్ బార్ -డిటో- — రు 135/-
స్త్రీలకు కర్వుడు బార్ -డిటో- — రు 140/-

గమ్యస్థానమునకు సుడ్సు ట్రేయినులో ఎఫ్ ఓ ఆర్ గా సంప్రదించు
బాంబే ఎక్సుపోర్టు కేల్సులాక్సు ఉచితము

ఎంక్వయిరీలు, ఆర్డర్లు అన్నియు దిగువ ఏ బ్రాంచీకు గాని సబ్ ఆఫీసులకుగాని పంపండి

న్యూ ఢిల్లీ — న్యూ ఏషియాటిక్ యిక్సు న్యూ పెట్రోలు పంపు కనాట్ సర్కస్
జైపూర్ — నం. మీర్జా యస్మాయిల్ రోడు
కలకత్తా — 12 చౌరంగీ స్క్వేర్
పాట్నా — 114 న్యూ మార్కెట్
నాగపూరు — ధరంపేట్ బిల్డింగు, కిశాబ్‌పేట్
జబల్‌పూరు — c/o లక్ష్మీబ్యాంకు లిమిటెడ్
గ్వాలియర్ — మదర్ భవన్, హజీరత్ పైగా, లష్కర్
పూనా — 211/12 మహాత్మాగాంధి రోడు,
హైదరాబాద్ (డక్కన్) — ఖామర్ గంజ్, సుల్తాన్ బజార్
లక్నో — 4 కైసర్‌బాగ్ సర్కస్
మద్రాసు — ఏజంట్లు భదరత్ యిండియా ట్రేడర్సు, [illegible]
అహమ్మదాబాద్ — అంబుక్ భవన్, K R 615/2 కిరి రోడు

హిందూ సైకిల్సు లిమిటెడ్

ఇరవీరియల్ బ్యాంకు అనెక్సు, బ్యాంక్ స్ట్రీట్, బొంబాయి

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరసార్మశిరాజమాంద్రి

ఆనందసుధ
కండపుష్టికి వీర్యవృద్ధి
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
లండ్ గ్రన్థరాజము.

ప్లైవుడ్

శ్రేష్ఠమైనవి నీళ్ళకు తడవనివి అరలరాదు పనులకు ఉపయోగించునవి
కమర్షియల్ ప్లైవుడ్ ప్రాదేశికులు యిచ్చుచు దొరకును
టోకు, చిల్లర ధరలకు వ్రాసి తెలిసికొనండి
మైసూర్ ప్లైవుడ్సు కార్పొరేషన్ లిమిటెడ్,
(మద్రాసు ఆఫీసు) (హైదరాబాదు)
54 పూనమల్లి హైరోడ్డు మద్రాసు 2 [illegible] బెంగుళూరు
ప్రతి పట్టణములోను పలుకుటకుగల ఏజంట్లు కావలెను.

## జూపూడి పోలీస్ స్టేషన్‌పై దాడి

### 99 మంది కమ్యూనిస్టులపై చార్జిషీటు దాఖల్

పొన్నూరు, జూన్ 28 జూపూడి పోలీసుస్టేషనుపైన, జూన్ 11 న జరుపబడిన కమ్యూనిస్టు దాడిసందర్భములో, జూపూడి మన్నవ, పచ్చలతాడిపర్రు, గోళ్ళపుడిపాడు వగైరా గ్రామములలోని 99 మందికమ్యూనిస్టులమీద, పొన్నూరు పోలీసువారు యిండియన్ పీనులోడు 148, 14[illegible] 307, 332, 337 సెక్షన్ క్రింద [illegible], 194 మదరాసు ప్రజాశాంతి రక్షణ చట్టం 7 1) క్రిందను, సబ్ మేజిస్ట్రేటు కోర్టులో నిన్న చార్జిషీటు దాఖలు చేశారు.

ఈ 9 మందిగోను ఇప్పటికి, 71 మంది మాత్రమే అరెస్టు అయివున్నారు మిగతా 28 మంది పరారులో వున్నారు

ఇంతకూ అరెస్టుఅయిన వారిలో ముగ్గురు తప్పనిసరి, నిన్న సబ్ మేజిస్ట్రేటు వి సుబ్బారావుగారు, బదలీ పెట్టారు (స్వ. వి.)


ప్రకటన

1945 మద్రాసు సిటీ యింప్రూమెంట్ ట్రస్టు ఆక్టు సెక్షన్ 51 (3) క్రింద నోటీసు

మూలం చెరువుగట్టు యింప్రూమెంటు స్కీము

[illegible]దమూలమున తెలియపరచున [illegible]మనగా, దిగువ తెలిపిన వివరణ గల [illegible], ట్రస్టీల బోర్డువారిచే 2.6-49 తేదీన [illegible] వారి మీటింగునందు తుది పరిష్కార [illegible] ఆమోదింపబడినవి. సదరు స్కీము మోదింపబడినట్లుగా, సెక్షన్ 51 (1) ప్రకారము గవర్నమెంటువారికి పంపబడినది

మెడ్యూలు

సుందరరావునాయుడురోడ్డు (ఆర్ ఎస్ నెం.10 ఆఫ్ మైలాపూరు) హద్దుగల ఏరియా, మాంటురోడ్డు (ఆర్ ఎస్ నెం 1411, 1431, 3817, 3838, 3864 ఆఫ్ మైలాపూరు) యింకను 6751 ఆఫ్ మైలాపూరు (త్యాగరాయనగరు).

వెంకటనారాయణ రోడ్డు (ఆర్, ఎస్. నెం. 6748 ఆఫ్ మైలాపూరు, (త్యాగరాయనగరు) త్యాగరాయనగరు డ్రెయిను (ఆర్ ఎస్. నెం. 4833, 4842, 6744, 6748 ఆఫ్ మైలాపూరు (త్యాగరాయనగరు)

మద్రాసు సిటీ యింప్రూమెంటుయొక్క ట్రస్టీల తరపున ప్రకటింపబడినది

కే. కే. వంబియార్,
ఛైర్మన్, 16-6-49


## ఆంధ్ర కమ్యూనిస్టుల విడుదల

### అసెంబ్లీలో మంత్రిగారి సమాధానం

మదరాసు, జూన్ 29' నేడు మదరాస్ అసెంబ్లీలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారి ప్రశ్నకు సమాధానము ఇచ్చుచు ఏప్రిల్ నుండి జూన్ వరకు ఆంధ్రదేశ కోస్తా జిల్లాలకు చెందిన 40 మంది కమ్యూనిస్టులు విడుదల చేయబడిరి ఇదే కాలములో 13 గురు అరెస్టుచేయబడి, నిర్బంధమునందుంచబడిరని యు ఇందులో ఇద్దరు హైకోర్టు వుత్తర్వులనను సరించి విడుదల చేయబడిరని సభా నాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు తెలిపిరి

శ్రీ రాఘవయ్య ఈ ప్రాంతములో 60 మంది కమ్యూనిస్టులచే చంపబడినందున విడుదలచేయబడిన వారినుండి సత్ప్రవర్తన నిమిత్తం ధరావతు ఏమైనా తీసుకొనుచున్నారా?

స విడుదలచేయబడిన వారినుండి ధరావతు తీసుకొనుట మామూలు కాదు. సత్ప్రవర్తన భంగం రాదని నమ్మకం చిక్కిన వెంటనే విడుదల చేయబడెదరు

శ్రీ రాఘవయ్య అచూకీ తెలియకుండా తిరినుతున్న కమ్యూనిస్టుల ఆస్తులను జప్తుచేసి వారికి హెచ్చరిక చేయుట మంచిదిగాదా?

స ఇది ప్రత్యేకముగ పరిశీలించవలసిన విషయం

పలాం కమ్యూనిస్టులు కామని, లేక సిద్ధాంతముపై విశ్వాసము తొలగినవారి విడుదలగురించి విచారించెదరా?

స అట్టివిన్నపములు పరిశీలించబడును. అయినా ప్రభుత్వంవారికిది అవసరమైన విచారణ చేసుకుంటుంది.

రజాఖాన్ ఈ సభాసభ్యుడు శ్రీ వెంకటేశ్వరులు విషయం విచారణకు వచ్చినదా?

స సలహాసంఘం ఈ సంబంధమైన విషయములను పరిశీలించును.

శ్రీ రాఘవయ్య కృష్ణా జిల్లాలో ప్రోగ్రెసివు కాంగ్రెసుపార్టీ అనువారు కమ్యూనిస్టులకు తావు యిచ్చుచున్నారు వారిపై ప్రభుత్వం చర్య తీసుకొనునా?

స: కమ్యూనిస్టులకు తావుయిచ్చే ఏ సంస్థ, వ్యక్తులపైనను ప్రభుత్వం చర్య తీసుకొనగ దు

## ప్రభుత్వపు విరాళాలు

అదనపు లాభాల పన్ను వల్ల వచ్చిన డబ్బునుండి 9 లక్షల రూ॥ తీసి ధర్మశాలలకు, వితంతు శరణాలయాలకు, పాఠశాలలకు, ఇతర ధర్మ సంస్థలకు ప్రభుత్వం ఈ ఏడాది ఇచ్చిందని తెలుస్తున్నది

హైదరాపాదు, జూన్ 29.—

గుట్టపు పందెముల మీద, కొన్నిరకాల జూదాల మీద హై॥ ప్రభుత్వం జూలై 1 నుండి పన్ను విధించి వసూలు చేస్తుందని అధికార ప్రకటన వెల్వడింది

## స్వామి రామనందతీర్థ హితవు

1వ పేజీ తరువాయి

కాని హైదరాబాదు సమస్య విలక్షణమన్న సంగతి మీరు గుర్తించుకోవాలి ఇతర భారతీయ సంస్థానాలకు ప్రయోజనకరమైన పద్ధతి హైదరాబాదుకు ప్రయోజనకరం కాకపోవచ్చు "కాక ఏమౌతుంది" అని అనుకోవడం వాస్తవిక పరిస్థితులకు కళ్లు మూసుకోవడమే కాని వేరు కాదు హైదరాబాదును రక్షించడానికి సాక్షాత్తు భారతసేనలు కదలిరావలసి వచ్చింది

వయోజనులచే ఎన్నుకోబడ్డ శాసనసభ నుండి ఏరబడిన ప్రతినిధులతోనే తప్ప ప్రజాప్రభుత్వం సిసలైనది ఎర్పడగు ఈ క్షణంలో ప్రజాప్రభుత్వం మాకు ఇస్తారా వస్తారా అని మొండిపట్టు పట్టేగారు ప్రజాస్వామ్యపు పునాదులు అట్టడుగు మంచి కట్టుకుంటూ రావాలన్న సంగతిని విస్మరిస్తున్నారు శాసనసభను సత్వరమే ఏర్పరిచాలని కాంగ్రెసు పట్టుబట్టింది ఎల్లా లేదన్నా ఈ సంవత్సరాంతానైనా శాసనసభ ఉదయించకతప్పదు ప్రజల్లో ప్రజాస్వామ్యభావం బాగా పాదుకోడానికి జిల్లాబోర్డులు, పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు మొదలయినవి ఎన్నుకోబడ్డ స్థానిక స్వపరిపాలనాసంస్థలు చాల అవసరం. కేవలం పరిపాలన బాగా వుంటే చాలదు. ప్రజావిశ్వాసంకూడా బలంగాఉండాలి రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాలలో ప్రజలకు క్రొత్త విలువల రుచి చూపించాలి ప్రజాస్వామ్యంవల్ల వచ్చిన హక్కులతోపాటు బాధ్యతలనుగూడా భరించగలశక్తిని ప్రజల్లో కలిగించాలి"

సంస్థాన భవితవ్యమునుగూర్చి ఆయన నిల్లా అన్నారు

"ఈ విషయమై ఇండియాలోని పెద్ద నాయకుల అభిప్రాయం మాకు బాగా తెలుసు

హైదరాబాదు భావిని నిర్ణయించే టప్పుడు మనం భారత సంస్థానాల సమస్యను యాపత్తూ దృష్టిలోపెట్టుకొని మరి ప్రవర్తించాలి ఒకటన్నరఏళ్ళ స్వల్ప వ్యవధిలో భారతదేశపటం తిరిగి వేయవలసిన అవసరం కలిగింది. భారతీయ భారతాన్ని, బ్రిటిషు భారతాన్ని ఇంతకాలంగా వేరుగా వుంచిన సంస్థానాలు రాష్ట్రాలలో లీనంచేయడం, సమాఖ్యలుగా సమ్మేళనం చేయడం జరిగింది.

లీనంచెయ్యడంలోకూడా క్రొత్త పద్ధతులు వచ్చాయి. భోపాల్ సరాసరి కేంద్ర పరిపాలనలోకి వెళ్ళింది మైసూరు క్రొత్త ప్రమాణ పత్రం వ్రాసుకోవలసి వచ్చింది. ఏది ఎల్లా వున్నా నిజమైన భారతదేశపటం ఇండియాలో కాశ్మీరు, నవాబుల అధికారం సమూలనాశనమైనప్పుడే చిత్రింపబడుతుంది.

హైదరాబాదు విముక్తి పొందింది, కనుక దానిని భాషా ప్రాంతాలుగా విడగొట్టి ప్రక్కనున్న రాష్ట్రాలతో చేర్చివేయడం హేతుయుక్తమైన చర్య అనడంలో సందేహంలేదు. అయితే భవిష్యత్తులో సంస్థానం ఏ రీతిగా వుండాలీ అనేదాన్ని తెల్పవలసింది నేనుకాదు, మీరు కాదు. ప్రజలచే ఎన్నుకోబడ్డ శాసనసభ. రాష్ట్రాలలో లీనంచెయ్యడ మనేది అటు రాష్ట్రాలకూ ఇటు సంస్థానానికీ కూడా సమానంగా సంబంధించిన విషయం. పరిష్కారమైన అదనులో సంస్థాన కాంగ్రెసు ఈ సమస్యపై ప్రజకు మార్గం సూచించగలదు. ఇండియాలో భాషా రాష్ట్రాలేర్పడితేగాని సంస్థాన భవిష్యత్తు తేలదని మీ రెవ్వరు భావించరాదు"

### జిల్లాల్లో పరిస్థితులు

జిల్లాలలో స్థితిగతులను గూర్చి మాట్లాడుతూ, తనకు ప్రజల నెదుర్కొనే కష్టాలు తెలుసుననీ, హైదరాబాదులోని మిలిటరీ ప్రభుత్వం ప్రజాస్వామిక భారత ప్రభుత్వానికి ప్రతినిధి అన్న విషయాన్ని ప్రజలు మరువరాదనీ స్వామీజీ చెప్పారు

"నిర్మాణాత్మకమైన విమర్శ, ప్రభుత్వంతో రాయబారాలు, వీటివల్ల మనం కోరింది సంపాదించగలం. అల్లా చేసినందువల్లనే ప్రజోద్ధరణకు తోడ్పడే అనేక సంస్కరణలను ప్రభుత్వం శాసించింది దీనికి కౌలుచట్టం, వెట్టిచాకిరి రద్దు మొదలైనవి ఉదాహరణలు వీటిని ఆచరణలో పెట్టడంలో ప్రభుత్వమూ, కాంగ్రెసూ కలిసి పని చేయాలి"

స్వామీజీ ఇంకా ఇల్లా చెప్పారు. మార్గాంతియుత అహింసామార్గంలో సంకల్పతీసుకోవాలని కాంగ్రెసు మార్గాలవల్ల కమ్యూనిస్టులు దౌర్జన్య ఇండియా [illegible] పక్షపాత రహిత ప్రజా స్వామ్యం, పని చేయడానికి వీలు [illegible] ప్రజాస్వామ్యం మార్గంలో [illegible] మనము తొలగించివేయాలి అందుకు ఆర్థిక, సాంఘిక అసమానత్వం నిర్మూలించబడాలి గాంధీజీ దీనికోసమే పాటుపడ్డాడు అవసరమైనదానికంటె ఎవరూ ఎక్కువ ధనంకలిగి ఉండరాదని ఆయన బోధించాడు.

## పండిట్ నెహ్రూ విజ్ఞప్తి

1 వ పేజీ తరువాయి

ఉపాహారముల ఉత్పత్తులను పెంపుచేయటానికి ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడుతుంది రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని కాని సమ్మిళితంచేసి గాని, చేయకుండా గాని, వారంలో కొన్ని రోజుల రేషనుగా అందజేయవచ్చును

"బియ్యం ఉపయోగించటాన్ని గురించి నేను ప్రత్యేకమైన హెచ్చరిక చేయవలసి వుంది మొత్తంగా గోధుమ, బియ్యం ఆహారము వాడకాన్ని మప్పితం చేసుకుని ఇతర ఆహారాలను తినవలసిన అవసరం అలా వుండగా బియ్యం వినిమయం చేసే విషయంలో ప్రత్యేకమైన హెచ్చరిక చేయవలసివుంది ఇప్పుడు ఇతర జేశాల నుంచి గోధుమను దిగుమతి చేసుకోవటాని కంటే బియ్యం దిగుమతి చేసుకోవటానికి చాలా మొక్కువ ఖర్చు తగులుతోంది బియ్యం వాడకాన్ని వీలైనంత తగ్గించి వేసుకోవలసిన ఇన్ని అవసరాలు మన నెత్తిన ఇలా వోచెంప కనుపిస్తూఉండగా, దీనికోసం మనం ఇంత యెందుకు వెంపరలాడతామో, ఇంత దుర్వ్యయానికి ఎందుకు ఒడిగడుతున్నామో నాకు ఆశ్చర్యముగాఉంది?—

'అధికోత్పత్తి కార్యక్రమంలో జేశంలోని అన్ని తరగతుల కార్మికులూ, నడుం కట్టాలి రైల్వే కార్మికులూ, రేవు కార్మికులూ, ప్రభుత్వ నౌకరులూ, ఇతర పౌరులూ, యెల్లరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి వుంది. ఇందులో రైతు ప్రధాన స్థానాన్ని వహించుతున్నా, తక్కిన వారందరికీ కూడా యెవరి బాధ్యతలు వారి కున్నయ్.

'ఆహారాన్ని దుర్వినియోగం చేయరాదని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దుర్వినియోగం యే రోజునా జరుగరానిది. డాంబిక ప్రదర్శనకాల కోసం విందులు, వగైరాలు చేసి ఆహారాన్ని విచ్చలవిడిగా దుర్వ్యయం చేయటం గర్హనీయం మనం ప్రతి కబళానికి పోరాడుతున్నాం. ఈ స్థితిలో గుప్పెడు మెతుకులు దుర్వినియోగం చేసినా అది తుంతవ్యంకాని అపరాధమే అవుతుంది.

'బ్రిటిష్ ఆహార శాఖాధికారి లార్డు బాయిడోర్ సలహాలను ప్రభుత్వం స్వీకరించింది వీలైనంత వరకు వాటిని ఆచరణలో సాధించటానికి ప్రయత్నించటం జరుగుతుంది.

పండిట్ నెహ్రూ రేడియో ప్రసంగంలో ఈ విధంగా చెప్పెను —

"ప్రతినిత్యము పరిపాలనా వ్యవహారములలో నిమగ్నుడనై ఉండి తుణమైనను తీరికలేక పోవుటచేత, బహిరంగ సమావేశములలో గాని రేడియోలో గాని మీతో ప్రసంగించడానికి నాకు కాలకాలముగా సావకాశము లేకపోయింది. ఈ లోపము సెట్టయినను నేను సవరించుకొనవలెననియే ప్రయత్నించుచున్నాను కాని దురదృష్ట విషయం ఏమనగా, నెలలో రోజుల సంఖ్య, రోజులో గంటల సంఖ్య పరిమితం అయినప్పటికీ నాకు ఇకముందు ఇదివరకుకన్న ఎక్కువ తరచుగా మీతో మాట్లాడడానికి వలను పడగలదని ఆశించుచున్నాను

ప్రజాస్వామ్య పరిపాలనలో ప్రజలు ప్రభుత్వముయొక్క కార్యకలాపములను విధానములను అవగాహన చేసుకొని వాటి గుణదోషములను వివేచించుట అవశ్యకము. ప్రభుత్వముయొక్క కార్యకలాపములను అవగాహన చేసుకొని నిర్మాణాత్మకమైన దృక్పథంతో వాటిని పరిశీలించ గల నప్పుడే ప్రజల విమర్శగాని ఆమోదంగాని సార్థకం అవుతుంది నిరర్థకంగా [illegible] విమర్శ చేయడం, రాజకీయములలో [illegible] తంలోను కూడా ఉపయోగకరమైనట్లు అవదు. ఉపన్యాసకులలోను పత్రికలు తమ కూడా భారత ప్రభుత్వ మన పట్ల ఇష్ట విమర్శకులకు కొదవలేదు [illegible] అభిమానస్థులు చున్న పనులలో విమర్శ [illegible] ఆయన ఈ [illegible] ఉన్నది సరియైన విమర్శ [illegible] అన్నారు. [illegible] కుండా జ్యోతి మిస్తాను [illegible] గుణదోషములను నిత్యాస [illegible] చేయునిదై దుర్భాషా [illegible] వడినప్పుడు మాత్రము దా[illegible] విధమైన ప్రయోజనము కలుగబోదు అది కేవలము అంత క్రోధానికీ అశక్త ద్వేషానికి చిహ్నముగా మాత్రమే పరిగణింపబడును ప్రధాన మంత్రిగా నేను ప్రభుత్వంలో ఉన్న గుణదోషము లన్నిటికీ పూటపడక తప్పదు ఏ విధములైన [illegible] దోషములను లోపములను నేను సంపూర్ణముగా గ్రహించి యున్నాను

కాని మీ వద్ద నేను సిగ్గుతో తలవంచుకుని తుచ్ఛత్వ పేడవలసిన దుష్కార్యమేమియు మేము చేసిఉండలేదు దృష్టికి నిష్పక్షపాతమైనవలసిన [illegible] ఏమియు కల్పించుటలేదు. గడచిన సంవత్సరములలోను భారతదేశం ప్రమాదాలను అధిగమించి బహు[illegible] పురోగమనం సాధించింది. మనము ఎన్ని ఇక్కట్లు పడుతు[illegible] ప్పటికీ, భారతదేశం వాటినన్ని[illegible] గలదని నేను నిస్సంశయముగా చె[illegible] భారతదేశాన్ని ఎవరైతే మనపాలి[illegible] స్తున్నారో భారతదేశ ప్రజల యె[illegible] ములే తమ జీవిత పరమాశయముగా [illegible] రెవరు పరిగణించుచున్నారో, అట్టి [illegible] షులస్త్రీలు అందరూ ప్రస్తుత జేశప[illegible] నిమృతిపాతంగా ఉద్వేగ రహితం[illegible] శీలించి, మన నెదుర్కొనుచున్న సమ[illegible] లలో బృహత్తరమైనవేవో స్వల్పమైన వేవో విడమర్చిచూచి, దుష్కరమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వమునకు తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. భారతదేశ మన్నా భారతదేశ ప్రజలన్న తృణీకారం ప్రదర్శించేవారికి నేను ఈ విజ్ఞప్తి చేయడం లేదు, భారతదేశాన్ని సంక్షోభంలోకి అరాచకంలోకి దింపి తమ నీచ ప్రయోజనాలను సాధించుకొనజూచే వారికీ, ఆకర్షణీయమైన నినాదాల మరుగున కుతంత్రాలు పన్ని హింసా ప్రవచనలతో జేశ నాశాన్ని సాధించ బూనెడువారికి నేను ఈ విజ్ఞప్తి చేయుట లేదు.

స్వప్రయోజన పరాయణులై సమిష్టి శ్రేయస్సును నిర్లక్ష్యం చేస్తూ స్వల్ప[illegible]

"గతమును విస్మరించండి భవిష్యత్తే చెడిపోతుంది." అని చెప్పి స్వామీజీ తెలంగాణంలో నిస్టు ఉపద్రవాన్ని అణచి ప్రభుత్వమూ కాంగ్రెసూ కలిసి పనిచేయాలనీ, వీలైనంతమంది వర్కరు నల్గొండజిల్లా అడవులకు పోయి రైతుల కష్టములను కృషి చెయ్యాలనీ, కమ్యూనిస్టు మోహాన్ని తగ్గించు మార్గాలు [illegible] స్వామీజీ సమావేశం ఎన్నో [illegible] నలనుగూర్చి ఆమోదం చెయ్యబడిందనికూడా

## హైదరాబాదునుంచి పాకిస్తా[illegible] 2 కోట్ల రూపాయల తర[illegible]

### పోలీసుచర్యానంతరం 6 మాసాల్లో

### రైల్వేఉద్యోగుల సంఘకార్యదర్శిపై[illegible]

హైదరాబాద్, జూన్ 29' పోలీసుచర్య అనంతరం 6 నెలలలో హైదరాబాదునుంచి పాకిస్తానుకు 2 కోట్ల రూపాయలు తరలింపబడిన వని ఇప్పుడు తెలియవచ్చింది. అంటే రోజుకు సగటున ఒక లక్షరూపాయలు చొప్పున తరలింపబడిన వన్న మాట. 'ఈ సొమ్ము సరాసరి పాకిస్తాన్ బాంకులలో జమ [illegible] బడినది. భారతదేశం దా[illegible] అక్కడికి బదిలీ చేయ[illegible] మొత్తాలు ఇందులో చేర[illegible]